క్లుప్తంగా

ముగిసిన నవోదయ పరీక్ష

తుంగతుర్తి: మండల కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ సందర్భంగా ఎంఈఓ బోయిని లింగయ్య మాట్లాడారు. నవోదయ పరీక్షకు ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు 182 మంది హాజరు కావాల్సి ఉండగా 140 మంది, తెలుగు మీడియం విద్యార్థులు 24 మందికి 13 మంది హాజరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నవోదయ ప్రిన్సిపాల్ నాగభూషణం, పరీక్ష చీఫ్ సూపరింటెండెంట్ ప్రవీణ్‌కుమార్, సీఎల్ఓ విష్ణు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఆత్మకూర్(ఎస్): పౌర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యంలో ఆదివారం జరిగే సెమినార్‌ను జయప్రదం చేయాలని జనసేన సమితి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీను శనివారం ఒక ప్రకటనలో కోరారు. 75 ఏళ్ల భారత రాజ్యాంగంపై, గమ్యం గమనంపై సూర్యాపేట జిల్లా కేంద్రంలో తిరుమల గ్రాండ్ హాల్లో జరిగే సెమినార్‌కు రిటైర్డ్ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సుదర్శన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీనియర్ జర్నలిస్టు రామచంద్ర మూర్తి, మల్లెపల్లి లక్ష్మయ్య, మాడభూషి శ్రీధర్, ధర్మార్జున్ హాజరుకానున్నట్లు తెలిపారు. మేధావులు, విద్యావంతులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని సెమినార్‌ను జయప్రదం చేయాలని కోరారు.

నీటికి అడ్డు కట్టలు వేయొద్దు



కాలువను పరిశీలిస్తున్న ఏఈ హరిస్వరూప్

అర్వపల్లి : ఎస్సారెస్పీ కాలువల్లో కొంత మంది రైతులు నీళ్లు పోకుండా రాళ్లు, అడ్డుకట్టలు వేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని నీటి పారుదలశాఖ ఏఈ హరిస్వరూప్ హెచ్చరించారు. 71డీబీఎం పరిధిలోని 10ఎల్ మైనర్ కాలువలో నీళ్లు వెళ్లకుండా సింగారంతండా, కాసర్లపహాడ్ తదితర ప్రాంతాల్లో రాళ్లు, అడ్డుకట్టలు వేశారని కొమ్మాల గ్రామ రైతులు శనివారం నీటి పారుదలశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి కాలువను పరిశీలించారు. అడ్డుగా ఉన్న రాళ్లు, కట్టలను తొలగించి వేయించారు. తమ అనుమతి లేకుండా జేసీబీ యజమానులు ఎక్కడబడితే అక్కడ తవ్వడం, అడ్డుకట్ట వేస్తే వాటిని సీజ్ చేయిస్తామని ఏఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.


మాల మహానాడు జాతీయ అధ్యక్షుడిపై ఫిర్యాదు

ఆత్మకూర్(ఎస్) : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగపై బెదిరింపులకు పాల్పడేలా అనుచిత ప్రకటనలు చేసిన రాముమ్మార్తిపై తక్షణమే హత్యాయత్నం కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి క్రిష్ణమాదిగ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో వర్గీకరణకు ఉద్యమిస్తున్న నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం హేయమైన చర్య అని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మారిపెల్లి జగన్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్‌చార్జి బత్తుల వెంకటరమణ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిపర్తి గంగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పల్లెల రాములు మాదిగ, ఆత్మకూరు మండల అధికార ప్రతినిధి మిర్యాల చిన్ని మాదిగ, మేడి మహేందర్ మాదిగ, ములకలపల్లి నాగేందర్ మాదిగ, కార్తీక్, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యక్షేత్రంలో పూజలు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలం తిమ్మాపురంలోని సూర్యక్షేత్రాన్ని శనివారం నకిరేకల్‌కు చెందిన శ్రీ శైవ క్షేత్ర వనితాశక్తి గ్రూప్‌ల ఆధ్వర్యంలో మహిళలు సందర్శించారు. ఈ సందర్భంగా సూర్యక్షేత్రంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే స్వామి, అమ్మవార్లకు సారె, వడిబియ్యం సమర్పించారు. అనంతరం భజనలు వేసి భక్తి గీతాలు ఆలపించారు. కార్యక్రమంలో వనితాశక్తి ఇంటర్నేషనల్ గ్రూప్ 1,2,3ల సభ్యులు, సూర్యక్షేత్ర వ్యవస్థాపకుడు జనార్దన్‌స్వామి, నరేష్, ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

తుంగతుర్తి : అర్హులైన లబ్ధిదారులందరికీ పార్టీల ప్రమేయం లేకుండా రేషన్ కార్డులు అందజేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దయానంద్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు పాల్పడకుండా దరఖాస్తు చేసిన అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేలా చర్య తీసుకోవాలని కోరారు. పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్, పూసపల్లి శ్రీనివాస్, ఎస్‌కె.రఫీక్, బాషా, బొంకూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్ముకున్న మంచు దుప్పటి





సూర్యాపేట పట్టణంతోపాటు సమీప గ్రామాల్లో శనివారం ఉదయం 9 గంటల వరకు మంచు దట్టంగా కమ్ముకుంది. సూర్యాపేటలోని ఎస్వీ కళాశాల మైదానంలో పట్టణవాసులు మంచులోనే వాకింగ్ చేస్తూ కనిపించారు. మంచు కారణంగా రోడ్లపై వాహనదారులు ఇబ్బందులు పడ్డారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, సూర్యాపేట

ఘనంగా త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు



త్యాగరాజ చిత్రపటాన్ని ప్రదర్శిస్తున్న సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, తదితరులు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలో గత 22 సంవత్సరాలుగా సుధా బ్యాంకు ఆధ్వర్యంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని రామాయణ పద కోకిల సంగీత ఆచార్య డాక్టర్ ద్వారం లక్ష్మి అన్నారు. శనివారం సుధా బ్యాంకు 25వ వార్షికోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన 22వ త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో ఆమె సన్మాన గ్రహీతగా పాల్గొని మాట్లాడారు. మారుమూల సూర్యాపేట పట్టణంలో త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. కర్ణాటక సంగీతానికి ఉన్న ప్రాముఖ్యతను ఇక్కడి ప్రజలకు తెలియజెప్పేందుకు సుధా బ్యాంకు ఆధ్వర్యంలో చేస్తున్న ప్రయత్నాన్ని అభినందించారు. పోపూరి పల్లవి బృందం ఆలపించిన శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేష్‌లు సంగీతకారులు ద్వారం లక్ష్మిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు త్యాగరాజ చిత్రపటంతో సుధా బ్యాంకు నుంచి త్రివేణి ఫంక్షన్ హాల్ వరకు సంప్రదాయ బద్ధంగా ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధా బ్యాంక్ చైర్మన్ మీలా మహదేవ్, ఎండీ పెద్దిరెడ్డి గణేష్, ఆప్త ఫౌండర్ చిమట శ్రీనివాస్, పెద్దిరెడ్డి రాజా, పానుగోటి నిర్మల, బోనగిరి భాస్కర్, కమలేకర్ శంకర్‌లాల్, ఏపూరి శ్రావణ్ కుమార్, సుజాత, తోట శ్యామ్‌తో పాటు బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు తప్పనిసరి



ప్రతిజ్ఞ చేస్తున్న వాహనదారులు

సూర్యాపేట : రోడ్లపై జరిగే ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని జిల్లా రవాణ శాఖ అధికారి జి. సురేష్ రెడ్డి సూచించారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుధాకర్ పీవీసీ కంపెనీ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనదారులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వాహనం నడిపే వ్యక్తితో పాటు, పక్కన ఉన్న వ్యక్తి తప్పనిసరిగ సీటు బెల్టు ధరించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. గ్రామాలు, మండలాల్లో వాహనదారులు రోడ్లు దాటేటప్పుడు ఇరువైపులా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా వాహనదారులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మోటార్ రవాణా అధికారి జయప్రకాష్ రెడ్డి, ఆదిత్య, తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ సెర్చ్ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ కనబరిచిన జయ స్కూల్ విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ వారు నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ ఫైనల్ లెవల్‌లో జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలకు చెందిన విద్యార్థులు తొమ్మిది ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ తెలిపారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తొమ్మిది ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. 9వ తరగతి నుంచి కె.కార్తికేయ రాష్ట్ర స్థాయిలో 1వ ర్యాంకు, వి.వైష్ణవి 2వ ర్యాంకు, పి.శివవంశీ 9వ ర్యాంకు, పి.షణ్ముక ప్రత్యయ్ 13వ ర్యాంకు, సీహెచ్.నందవర్ధన్‌రెడ్డి 15వ ర్యాంకు, కె.దేవిప్రియ 16వ ర్యాంకు, ఆర్.విష్ణు వర్ధన్ 20వ ర్యాంకు, పి.శ్రీశ్వాస 22వ ర్యాంకు, 10వ తరగతి నుంచి సీహెచ్.అక్షయ్ 9వ ర్యాంకులు సాధించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు డైరెక్టర్లు బింగి జ్యోతి, జిల్లా పద్మ అభినందించారు.

సత్తా చాటిన సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : డాక్టర్ ఏఎస్ రావు అవార్డు కౌన్సిల్ వారు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లో నిర్వహించిన 34వ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ 2వ లెవెల్‌లో సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. పదో తరగతిలో వై.ప్రజ్ఞారెడ్డి 3వ ర్యాంకు, ఎస్.సాయి గోకుల్ 5వ ర్యాంకు, బి.ప్రణవి 19వ ర్యాంకు సాధించగా 9వ తరగతి నుంచి ఆర్.వెంకట సాయి ప్రణవ్ 3వ ర్యాంకు, డి. దినేష్ మల్లిక్ 4వ ర్యాంకు సాధించారు. రెండు రాష్ట్రాల్లో ఎంపికైన మొత్తం 43 మంది విద్యార్థుల్లో ఐదుగురు సిటీ టాలెంట్ స్కూల్ విద్యార్థులు ఉండటం ఆనందంగా ఉందని కరస్పాండెంట్ ఆర్.ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న ఏపూరి సోమన్న, పాల్గొన్న నాయకులు

నాగారం : లక్ష డబ్బులు, వెయ్యి గొంతులు తుంగతుర్తి నియోజకవర్గ స్థాయి ట్రాన్స్ జెండర్ కమిటీని శనివారం నాగారం మండల కేంద్రంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా నాగారం మండల కేంద్రానికి చెందిన ట్రాన్స్ జెండర్ చిప్పలపల్లి నిహారిక మాదిగ, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు చైతు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఏపూరి సోమన్న మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ సాధనకై ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు, వెయ్యిగొంతుల రథయాత్ర ప్రారంభాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సూర్యాపేట జిల్లా నుంచి ప్రతి ఒక్క మాదిగ బిడ్డ డప్పు సంకన వేసుకొని తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈటూరులో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పేరాల వెంకన్న కుటుంబానికి రూ.5వేలు, పేరాల జ్యోతి కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో లక్ష డప్పులు, వేల గొంతులు కళామండలి నియోజకవర్గ అధ్యక్షుడు చిప్పలపల్లి మల్లేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు శైలేందర్, తడకమళ్ల పరశురాములు, వంగూరి నరేష్, కందుకూరి రవి, గుడిపాటి కోటేష్, సంపత్, విష్ణు, గణపురం ప్రసాద్, శ్రావణ్, చిప్పలపల్లి రాములు, సోమనర్సయ్య, మల్లయ్య, సోమయ్య, అంజయ్య, సైదులు, లక్ష్మణ్, రమేష్, ఎం.పరశురాములు, మహేందర్, కృష్ణ, సముద్ర పాల్గొన్నారు.

మాజీ సీఎం ఎన్టీ రామారావుకు నివాళి



నివాళులర్పిస్తున్న బాల భవన్ సిబ్బంది

సూర్యాపేట : వెండితెర మహానటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం జిల్లా కేంద్రంలోని బాల భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, విశ్రాంత ఉత్తమ ఉపాధ్యాయుడు గుండా రమేష్ హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలుగుజాతికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన ఘనుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బాల భవన్ సూపరింటెండెంట్ బి.రాధాకృష్ణారెడ్డి, సిబ్బంది డి.ఎల్లయ్య, ఉమారాణి, సత్యనారాయణ సింగ్, అనిల్ కుమార్, సాయి చరణ్, వీరు నాయుడు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుల గుర్తింపు సర్వే

నూతనకల్ : బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలనే లక్ష్యంతో బాల కార్మికుల గుర్తింపు సర్వేను చేపట్టినట్లు మండల విద్యాధికారి రాములునాయక్ తెలిపారు. శనివారం క్లస్టర్ రీసెర్చ్ పర్సన్స్‌ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సర్వేను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి గ్రామంలో బడి ఈడు పిల్లలను, వివిధ రంగాల్లో బాలకార్మికులుగా పనిచేస్తున్న వారిని గుర్తించి బడిలో చేర్పించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ జానకిరాములు, రవీందర్, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

జాగ్రత్తలతో వ్యాధుల నివారణ

పెన్‌పహాడ్ : జాగ్రత్తలు పాటించి వ్యాధులను నివారించుకోవచ్చని మండల వైద్యాధికారి ప్రవంతి అన్నారు. శనివారం చీదెళ్లలో నిశ్చయ్ శివర్ క్యాంపు నిర్వహించారు. క్షయవ్యాధి, మధుమేహం నిర్ధారణ కోసం నమూనాలు సేకరించారు. పరీక్షలు నిర్వహించి బాధితులకు మందులు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నాజియా, శ్రీశైలం, బూత రాజు సైదులు, శ్రీనివాసులు, చంద్రశేఖరరాజు, ప్రియాంక, ప్రేమ్‌కుమార్, లింగాల రాజు, రేణుక, మాధవి, ప్రసాద్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలి

తిరుమలగిరి : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సీపీఎం నాయకుడు కడెం లింగయ్య అన్నారు. శనివారం అనంతారంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాన్ని పరిశీలించారు. ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి పేదలందరికీ అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడారి లింగయ్య, చిత్తలూరి సోమయ్య, ఎం.లక్ష్మి, పి.నగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి స్థల పరిశీలన

మద్దిరాల : మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి 2ఎకరాల స్థలాన్ని డీఎంహెచ్ఓ కోటాచలం శనివారం పరిశీలించి మాట్లాడారు. త్వరలోనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులను ప్రారంభిస్తామని అన్నారు. వెంటనే ల్యాండ్ డాక్యుమెంట్‌ను తమకు అందజేయాలని తహసీల్దార్ అమీన్‌సింగ్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అమూల్య, ఆర్ఐ వహీద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

● ఎమ్మెల్యే మందుల సామేల్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సామేల్

తిరుమలగిరి : ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని, వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తుంగతుర్తి శాసన సభ్యుడు మందుల సామేల్ అన్నారు. తిరుమలగిరిలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం 30 ఏళ్ల నుంచి జరుగుతుందని తెలిపారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా సుప్రీం కోర్టు ఆర్డర్ ప్రకారం వర్గీకరణ జరగాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణకు మద్దతు ఇచ్చిందని తెలిపారు. వర్గీకరణకు మద్దతుగా ఈ నెల 26వ తేదీన తుంగతుర్తిలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. 9 మండలాల నుంచి అందరూ హాజరు కావాలని పిలుపునిచ్చారు. వర్గీకరణ ఏ ఒక్కరికి వ్యతిరేకం కాదని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, సుధాకర్ రెడ్డి, పైళ్ల సోమిరెడ్డి, గుడిపాటి సైదులు, పాలెపు చంద్రశేఖర్, కడియం పరమేష్, పేరాల వీరేష్, జమ్మిలాల్, డానియల్, సుంకరి జనార్దన్, సుధాకర్, మధుకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుతో రైతులకు ఇబ్బందులు



మాట్లాడుతున్న యోగానందచారి

అర్వపల్లి : యాసంగి సీజన్‌కు గాను జిల్లాకు గోదావరి జలాల విడుదలకు సంబంధించి నీటి పారుదల శాఖ అధికారులకు అవగాహన లోపించడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది దరూరి యోగానందచారి అన్నారు. అర్వపల్లిలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను కొమ్మాల, కోడూరు, కాసర్లపహాడ్ తదితర గ్రామాల్లో వరి పంటలను పరిశీలించగా గోదావరి జలాలు అందక ఎండిపోతున్నాయని చెప్పారు. అధికారులు గోదావరి జలాల విషయంలో ముందస్తు ప్రణాళిక లేకుండా వ్యవహరిస్తున్నారని అన్నారు. షెడ్యూల్ ప్రకారం నీటిని ఇవ్వడం లేదని తెలిపారు. చివరి భూములకు నీళ్లు అందని పరిస్థితి నెలకొందన్నారు. స్థానిక ఎమ్మెల్యే వెంటనే నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం జరిపి పంటలకు కావాల్సిన మేర నీటిని విడుదల చేయించాలని సూచించారు. చెరువులు, కుంటలు నిండేలా, చివరి భూములకు నీళ్లు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, పెసరు సతీష్‌రెడ్డి, లక్ష్మణ్, అమీనుద్దీన్, ఉపేందర్, కోటిప్రసాద్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి ఆశ్రమానికి తరలింపు



మతి స్థిమితం లేని వ్యక్తిని తీసుకెళ్తున్న సిబ్బంది

చివ్వెంల : మతి స్థిమితం లేని వ్యక్తిని అధికారులు శనివారం ఆశ్రమానికి తరలించారు. గత కొంత కాలంగా సూర్యాపేట మండలం శాంతినగర్ గ్రామ శివారులోని జియో పెట్రోల్ బంక్ పక్కన మతిస్థిమితం లేని వ్యక్తి చెట్ల కింద ఉంటూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం కొంత మంది జర్నలిస్టులు, ఆటో డ్రైవర్లు అతనిని చూసి అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో సూర్యాపేట సివిల్ సప్లై డీటీ నాగలక్ష్మి, చివ్వెంల ఎస్ఐ వి.మహేశ్వర్ అక్కడికి చేరుకొని దీనస్థితిలో ఉన్న వ్యక్తికి జుట్టు కత్తిరించి, స్నానం చేయించి, కొత్త దుస్తులు వేసి చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథాశ్రమానికి పంపించారు. ఈ కార్యక్రమంలో హెచ్ కానిస్టేబుల్ సుధీర్, వెంకటేశ్వర్లు, స్థానికులు షేక్ నాగులు పాష, తన్నీర్ వెంకట్, నల్లబోతు బాలరాజు, షేక్ షబ్బీర్, షేక్ ఫిరోజ్, నజీర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కాలువలో రైతుల నిరసన



నాగారం : లక్ష్మాపురంలో ఎస్సారెస్పీ కాలువలో నిలబడి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

నాగారం : లక్ష్మాపురంలో అసంపూర్తిగా ఉన్న ఎస్సారెస్పీ కాలువలను పూర్తి చేసి, చివరి ఆయకట్టు రైతుల పంటలకు సాగునీటిని అందించాలని కోరుతూ శనివారం రైతులు ఎస్సారెస్పీ మైనర్ కాలువ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేశగాని నర్సయ్య మాట్లాడారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ వెంటనే స్పందించి కాలువల పనులను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. పంటలకు సాగు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు శాగంటి నర్సయ్య, మల్లయ్య, ఉప్పలయ్య, నరేష్, సత్తయ్య, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూముల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి



చివ్వెంల : దురాజ్‌పల్లిలో భూసర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి



మద్దిరాలలో నిర్వహిస్తున్న సర్వేలో పాల్గొన్న తహసీల్దార్ అమీన్‌సింగ్



నూతనకల్ : మాచనపల్లిలో సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు



అర్వపల్లి : తిమ్మాపురంలో..



ఆత్మకూరులో సర్వే చేస్తున్న అధికారులు

చివ్వెంల : సాగుకు యోగ్యం కాని భూముల సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గాయంవారిగూడెం, దురాజ్‌పల్లి గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ సర్వేను పరిశీలించి మాట్లాడారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు వెరిఫికేషన్ వంటి కార్యక్రమాలను ఇంటింటికీ తిరుగుతూ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ క్రిష్ణయ్య, ఎంపీడీఓ సంతోష్ కుమార్, ఏఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అర్వపల్లి : మండల వ్యాప్తంగా ఆరు బృందాల అధికారులు రైతు భరోసా సర్వే నిర్వహిస్తున్నారు. గ్రామాల వారీగా కేటాయించిన బృందాలు సాగుకు ఆమోదయోగ్యమైన భూముల వివరాలను సేకరిస్తున్నారు. కాగా సర్వేను వివిధ గ్రామాల్లో శనివారం తహసీల్దార్ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఓ గణేష్, ఏఈఓలు శోభారాణి, సత్యం, సీనియర్ అసిస్టెంట్ జలేందర్‌రావు, గిర్దావర్‌లు పాటి వెంకట్‌రెడ్డి, ప్రసన్న, సిబ్బంది పాల్గొన్నారు.

మద్దిరాల : సేద్యానికి పనికిరాని భూములను గుర్తించడం కోసం గ్రామాల్లో సర్వే నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అమీన్‌సింగ్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 26వ తేదీలోపు గ్రామాల్లో గ్రామ సభలను ఏర్పాటు చేసి అర్హులను గుర్తించి రైతు భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఐ చంద్రశేఖర్, ఏఓ అనిషా రూహి, ఆర్ఐ వహీద్, ఏఈఓ అనూష, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : సాగుకు పనికి రాని భూములను గుర్తించాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో సాగుకు పనికిరాని భూములకు రైతుబంధు పథకం ద్వారా లబ్ధిపొందారని, అలాంటి వారిని గుర్తించడం కోసం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆయా గ్రామాల్లో గ్రామసభల ద్వారా జాబితాను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అభ్యంతరాలు ఉన్న వ్యక్తుల నుంచి నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మురళీబాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల వ్యాప్తంగా రైతు భరోసా సర్వే ముమ్మరంగా కొనసాగుతోంది. మండల వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ ఉద్యోగులతోపాటు వ్యవసాయ శాఖ అధికారులు ఆయా గ్రామాలలో తిరుగుతూ సాగు చేయని భూముల వివరాలు సేకరిస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

చిన్నారుల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలి

నూతనకల్ : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులపై అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని ఏసీడీపీఓ కిరణ్మయి అన్నారు. శనివారం నూతనకల్ మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అంగన్‌వాడీల ద్వారా చిన్నారులకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సకాలంలో అందించి, వారిలోని పెరుగుదలను గుర్తించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం హాజరు పట్టికను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజులత, అంగన్‌వాడీ టీచర్ బండపల్లి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

20న గీత కార్మికుల నిరసనలు

నూతనకల్ : గీత కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఈ నెల 20న రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న నిరసనలను విజయవంతం చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకుడు బత్తుల జనార్దన్ కోరారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచాలను అందించాలని, ప్రమాద బాధితులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాను చెల్లించాలని అన్నారు. చనిపోయిన గీత కార్మికుల కుటుంబ సభ్యులకు రూ.10లక్షలు అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం నాయకులు బూడిద మల్లయ్య, కారింగుల వీరచంద్రం, శ్రీరాములు, మొగుళ్ల రవి, బండపల్లి చంద్రు, జలేందర్, బూడిద శ్రీనివాస్, బండపల్లి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

చివ్వెంల : గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని పార్టీ రాష్ట్ర నాయకుడు దేవరం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం గుంజలూరు గ్రామంలో ఉపాధిహామీ పనుల కింద రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సీసీరోడ్లు, డ్రెయినేజీ పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొనకొండ వీరయ్య, అమరారపు శ్రీనివాస్, సుంకరి ఉపేందర్, పెద్ది అంజయ్య, ఐతరాజు రామమల్లు, పుల్లయ్య, నాగార్జున, వెంకన్న, సత్యం పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

పెన్‌పహాడ్ : అనంతారం గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు కట్ల వెంకన్న తండ్రి కట్ల కొండయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. శనివారం మృతుడి కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు పరామర్శించారు. అనంతరం కొండయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి మధు, రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి అబీద్, శోభారెడ్డి, చల్లమళ్ల నరసింహ, పల్స మల్సూర్‌గౌడ్, సంధ్యాల సైదులు, సలీమ్‌పాషా, రాపర్తి వెంకన్న, తూముల సాయి, చెన్ను రమణారెడ్డి, ఎరెడ్ల శ్రీనివాస్‌రెడ్డి, షేక్ లతీఫ్, బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బొల్లం లింగయ్య, పిచ్చయ్య, అప్పయ్య, కనకయ్య పాల్గొన్నారు.